# రక్షణలో ఎదుగుట

## Growing up in Salvation

### ఉపోద్ఘాతము

మనము క్రొత్త నిబంధన పత్రికలను చదువుట ద్వారా అనేక వేదాంతములు, నైతిక బోధలు మరియు అభ్యాసములు నేర్చుకొన్నను, మనము పత్రిక యొక్క ఉద్దేశమును తప్పిపోవచ్చును. పేతురు మన కొరకు ఏర్పాటు చేసిన నాటక సందర్భ ములో మనము అతని పత్రికలను చదువ లసిన అవసరం ఉన్నది. మన హృదయము లలో మనస్సులలో దేవుడు ముద్రించ కోరుకొనిన జీవనియమములను మన మీ విధముగానే నేర్చుకొంటాము. క్రైస్తవుల జీవితములకు జీవనియము లను అన్వయిం చుట, క్రీస్తు రక్తమునందలి దేవుని నూతననిబంధన ద్వారా మాత్రమే సాధ్యమవు తుంది (మత్తయి 26:28; హెబ్రీ. 8:10-12). మానవజాతికి దేవుడను గ్రహించిన చివరి నిబంధన ఇది. మనము ఇప్పుడే దీనిని పొందవలసిన అవసరం ఉంది, "తీర్పు దేవుని ఇంటి యొద్ద ఆరంభమగు కాలము వచ్చియున్నది, అది మన యొద్దనే ఆరంభమయితే. దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతియేమవును?" 1 పేతురు 4:17. తరువాత పాఠములో దేవుని నూతన నిబంధనను గూర్చి ఎరుగని లోకమందున్న ప్రజలకు సువార్త ప్రకటించుటకు ప్రతి క్రైస్తవునికి గల బాధ్యతను ఆలోచన చేయుదము.

పేతురు పత్రికల గ్రహీతలను త్వరలోనే సాతాను బోధకులు ఎదుర్కొన బోతున్నారు. "తమ సొంత దురాశలను అనుసరించు" నాస్తిక అజ్ఞాన అపహాసకులు విస్తృత ముగా వారిని ఎదుర్కొన బోతున్నారు. క్రైస్తవుడు బయటి సవాళ్ళతో పాటు మన అంతరంగమందలి "పాపపు జాడలకు" విరుద్ధముగా ప్రతిరోజు, ప్రతి గంట పోరాడవలెను. మనమింకా ఆదామునందున్నాము (యాకోబు 1:13-15). ఆదాము, హవ్వలు నిబంధన మీరుట వలన మనము వివేచించు మానసిక సామర్థ్య మును పొందియున్నాము. మనమాలోచించి, అనుభూతిచెంది, చేయవలసిన మంచి చెడుల పద్ధతులు మన మెరుగుతాము (రోమా 12:9, 21; 16:19). మనము "ఆత్మకు విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించు" 1 పేతురు 2:11 టకు ప్రయాసపడతాము.

పేతురు పత్రికల యొక్క ఉద్దేశము అసలైన గ్రహీతలను సిద్ధపరచుట. వారి దైనందిన వాడుక జీవితములోని ప్రతి విషయమునందు వారు సిద్ధముగా ఉండవలసిన అవసరం ఉన్నది. అనేక ప్రభుత్వములను, మాధ్యమాలను అబద్ధ బోధకులు మరియు అపహాసకులు నియంత్రిం చుట వలన మనము అవే పోరాటములు పోరాడవలసి యున్నది. అన్ని పోరాట పద్ధతులలోను క్రమశిక్షణ కఠినమైన కారకము. యుద్ధమునందు క్రమశిక్షణను నిర్వహించుటకు సైనికులు తమ పై అధికారులకు లోబడుట నేర్చు కొనవలెను. క్రైస్తవులకు కఠినమైన పోరాటము దేవుని చిత్తమునకు మనలను "మనము" లోబరచుకొనుట కావచ్చును. దీనినే ప్రతి తలిదండ్రి తమ పిల్లల నుండి పొందుటకు కష్టపడతారు. క్రైస్తవులముగా మనము దేవునికి "మనలను" లోబరచుకొను వైఖరిని నేర్చుకొని దానిలో ఎదిగినప్పుడు, మనదైనందిన పోరాటాలలో వత్తిడి తగ్గుతుంది. దయచేసి ఏడవ పాఠము యొక్క ఉపోద్ఘాతమును పునర్వీక్షించండి. ఎనిమిదవ పాఠము ఏడవ పాఠము యొక్క కొనసాగింపు. గతపాఠములోని పటమును తిరిగి చూడండి. మనమిప్పుడు ఉద్యోగి/యజమాని యొక్క సంబంధ పఠనమును ఆలోచించుటకు సిద్ధముగా ఉన్నాము.

### పాఠము

**లేఖన భాగము: 1 పేతురు 2:18-21.** పనివారలు అను మాట oyketace అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. అది గృహ సంబంధ సహాయమును సూచిస్తుందని W. E. Vine తెలిపినాడు. లోక జనాభాలో అధిక శాతము ఏర్పాటు చేయబడిన మరొక కదనరంగమునకు సంబంధించి యున్నారు. కనుక ఇది ప్రాముఖ్య మైనది. ఉద్యోగమిచ్చు యజమాని (బాస్) ఉంటాడు. అలాగే ఉద్యోగి ఉంటాడు. క్రైస్తవులు మన విశ్వాసపు గురినందు ఎలా "ఎదుగుతారో" చూపించుటకు పేతురు ఉద్యోగి యొక్క స్థితిని ఎన్నుకొనినాడు. మన విశ్వాస గురులలో ఒకటి దేవుని కుమారులుగా మన గుర్తింపునందు అభివృద్ధిచెందుట. మెప్పు, మహిమ, ఘనత అను సహజ కోరికలతో దేవుడు మానవ జాతిని సృష్టించినాడు. మన ఆత్మల యొక్క రక్షణ, మన విశ్వాసము అంతటా పరివేష్టించియున్న గురి. యేసు ప్రత్యక్షమైనప్పుడు, క్రైస్తవుల యోగ్యమైన విశ్వాసము అతనికి, ఆమెకు మెప్పు, మహిమ, ఘనత అను ఫలితమును ఇస్తుంది (1 పేతురు 1:7-9).

ఈ లేఖనములో **మెప్పు** అని తర్జుమా చేయబడిన గ్రీకు మాట epainos. దీని అర్థము, మెచ్చుకొనదగిన విషయము. **ఘనత** అను మాటకు వాడిన గ్రీకు మాట time; దీని అర్థము, ఉన్నతమైన స్థాయిలో గొప్పగా ఎంచుట. **మహిమ** doxa అను మాట నుండి తర్జుమా చేయబడినది. అర్థము, స్పష్టమైన మహిమ, అనగా ఒకడు తనను మంచిగా ఇతరులకు కనబరచుకొనుట. రోమా 2:7, 10లో ఘనత, మహిమ యొక్క అర్థమిది. ఇప్పుడు క్రైస్తవులు ఏమి వెదకుచున్నారో, దానిని తీర్పు దినమున పొందుతామని పౌలు వివరించినాడు. 1 పేతురు 2:7లో మెప్పు, మహిమ వాటి క్రమ ములో ఎందుకు పొందుతారో ఏ మంచి కారణము కనిపించదు.

యేసు ఈ లేఖన భాగమును పరిశుద్ధాత్మ ద్వారా పేతురునకు అందించి యున్నాడు (యోహాను 16:12-15). యేసు ఈ వైఖరిని బోధించి ప్రదర్శించక ముందు, పేతురు మరికొంతమంది

ఇతర అపొస్తలులు "భౌతిక నిందలకు ఒకడు తన్నుతాను లోబరచుకొనవలెను" అను బోధను అంగీకరించలేదు. మనము దేవుని పిల్లలమని చూపించుటకు ఆయన ప్రజలకు అన్యాయపు శ్రమలు అవసరమని యేసు రుజువు చేసియున్నాడు (1 పేతురు 2:21-25). ఆయన కార్యక్రమము లన్నిటిలోను దేవుని చిత్తమును అగ్రస్థానమందుంచియున్నాడు. క్రీస్తు మనస్సు కలిగియుండుటకు క్రైస్తవులు ప్రయాసపడవలెను (1 కొరింథీ. 2:16).

ఈ లేఖన భాగములో మనము కనుగొను సూత్రము 19వ వచనములో కనుగొన బడుతుంది. "ఎవడైనను అన్యాయముగా శ్రమపొందుచు, దేవుని గూర్చిన మనస్సాక్షి కలిగి, దుఃఖము సహించిన యెడల అది హితమగును." మన దైనందిన జీవితములో దేవుని గూర్చిన మనస్సాక్షి కలిగి యుండుట భక్తి అను మాటకు గ్రీకు మాటయైన eusebeia యొక్క అర్థము. 2 పేతురు 1:3, 6, 7; 3:11 చూడండి. పౌలు తిమోతికి వ్రాసిన తన పత్రికలలో eusebeia అను మాటను అనేక సార్లు ఉపయోగించినాడు. 1 తిమోతి 2:2; 3:16; 4:7, 8; 6:3, 5, 6, 11; 2 తిమోతి 3:5 చూడండి. మన మంచి మరియు దుష్టులైన యజమానుల పట్ల, క్రైస్తవులు ఒకరి పట్ల ఒకరు చూపు చర్య, ప్రతిచర్యలు అతడు గమనిస్తున్నాడు. విశ్వాసులగు సహోదరులకు, దేవునికి మరియు మన రాజునకు మనలను మనము లోబరచుకొను ఉద్రేక వైఖరిని అభివృద్ధిపరచు కొనుట కొరకు ఇది తర్ఫీతు స్థలము.

**వాక్యభాగము: 1 పేతురు 3: 1-6.**

> *ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమ పెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్నుతాను అప్పగించుకొనెను. మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను ద్రాను మీద మోసికొనెను. ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత నొందితిరి.*
>
> *1 పేతురు 2:23, 24*

"అటువలె స్త్రీలారా, మీరు మీ స్వపురుషులకు లోబడియుండుడి," "అటువలె" అని పేతురు వ్రాసినప్పుడు, యేసు సిలువ మరణమును సూచిస్తున్నట్లయితే, యేసుకు వాడిన సర్వనామములు భార్యను సూచించుటకు మార్చబడియుండవచ్చును. 23వ వచనములో ఆమె భర్త క్రైస్తవుడు కాదు. "నీ భర్త నీ పైకి నిందలు విసరినప్పుడు,ప్రత్య పకారం చేయకు; నీవు బాధింపబడినప్పుడు, భయపెట్టకు. దానికి బదులు, నిన్ను నీవు దేవునికి అప్పగించుకొనుము, ఆయన నీకు తీర్పుతీర్చు వాడు." ఇది దాని తాత్పర్యమైయుండవచ్చును. క్రైస్తవులు అధికారులకు ఎలా స్పందిస్తారు; మన కఠిన శ్రమకు మన యజమానులు న్యాయమైన వేతనములు చెల్లించనప్పుడు మనమెలా స్పంది స్తాము; అను ఇతర దృశ్యములను పేతురు చార్టుపై సూచిస్తూ ఉండి ఉండవచ్చును. విషయము ఇదే అయినట్లయితే, యేసుక్రీస్తు కొరకైన సర్వనామముల స్థానమందలి మన గుర్తింపుతో క్రైస్తవులందరికి 23వ వచనము తాత్పర్యము కావలెను. మనలను నిందించువారు మారమనస్సు పొంది, దేవుని పాప క్షమాపణను వెదుకక పోయినట్ల యితే, ఈ విషయములలో దేవుడు మన పట్ల శ్రద్ధతీసికొంటాడు. మనలను నిందించు వారి మారుమనస్సు కొరకు మనము ప్రార్థించవలెను. దయచేసి రోమా 12:17-21 చదవండి. ఈ లేఖనమును మనము అన్వయించుకొనవలెను.

మనలో చాలా మంది "కేవలం తీర్పు కొరకు" చూచు సందర్భములో పేతురు వివిధ దృశ్యాలను ఎన్నుకొన్నాడు. "న్యాయమైన పరిష్కారము" పొందనప్పుడు మన మెలా ప్రతిస్పంది స్తాము? యేసు ఎలా స్పందించినాడో అతడు చెప్పియున్నాడు, "మీకు మాదిరి ఉంచిపోయెను" 1 పేతురు 2:21. పేతురు, యేసు ప్రభువుతో అక్కడ ఉండుటవలన లోబడు వైఖరిని ఆయన ఎలా బయలుపరచినాడో పేతురుకుతెలుసు. కొందరు క్రైస్తవులు అమ్మబడినట్లుగ మనము దాస్యమునకు అమ్మబడనట్లయితే, రాజ్యపౌరులుగా న్యాయము వెదకుటకు, మనము స్వతంత్రు లము. మనము "దుష్టత్వమును కప్పిపెట్టుటకు మీ (మన) స్వాతంత్ర్యమును వినియోగ పరచ కూడదు" 1 పేతురు 2:16 మరో విధముగా చెప్పవలెనన్న, న్యాయము కొరకు మన బలహీనమైన వ్యాజ్యమును కప్పిపెట్టుటకు మంచి న్యాయవాదిని కుదుర్చుకొనకూడదు. యేసు ఉపమానము నందు, స్త్రీ న్యాయము పొందనప్పుడు, వ్యాజ్యమును విడచిపెట్టుట లేక దేవునికి ప్రార్థించుట అను అవకాశములు ఇవ్వబడినవి (లూకా 18:1-8). దేవుని పిల్లలు అధికారుల నుండి, యజమానుల నుండి లేక జీవిత భాగస్వామి నుండి న్యాయము పొందకపోవచ్చును. మనము నిరీక్షణను విడచిపెట్టక ప్రార్థించవలెను. దేవుని కుమారులు, కుమార్తెలుగా మన గుర్తింపునందలి మన విశ్వాసము: మన మిప్పుడు ఆయన చిత్తమునకు లోబడినట్లయితే, తీర్పు దినమున ఆయన మనకు న్యాయమును ఇస్తాడు. "కాబట్టి దేవుని చిత్త ప్రకారము బాధపడువారు సత్ప్రవర్తన గలవారై, నమ్మకమైన సృష్టికర్తకు తమ ఆత్మలను అప్పగించుకొనవలెను" 1 పేతురు 4:19.

1 పేతురు 3:1-6, వాక్య భాగమునందు, క్రైస్తవ స్త్రీని ప్రత్యక్షపరచుటకు పేతురు ఎన్నుకొని యున్నాడు. తిరిగి జన్మించని ఒక వ్యక్తిని ఆమె వివాహము చేసికొనియున్నది. ఆమె తిరిగి జన్మింపక ముందు అతనిని వివాహము చేసికొని ఉంటుందని స్పష్టముగా కనిపిస్తుంది. 1 కొరింథీ. 7:1-40లో సాధారణ వివాహమును గూర్చి మరియు ప్రత్యేక ముగా క్రైస్తవులు అవిశ్వాసులతో వివాహ నిబంధ నలో జతపరచబడుటను గూర్చి, అపొస్తలుడైన పౌలు తన ఉద్దేశమును మరియు ప్రభువు ఉద్దేశములను తెలియపరచి నాడు (7:10, 11, 17). క్రైస్తవులు ఎవరిని వివాహము చేసికొనవలెనను దానిని గూర్చి పౌలు ప్రత్యేకముగా చెప్పినాడు (7:39; 2 కొరింథీ. 6:14-18). "కొరింథీయులకు వ్రాయబడిన పత్రికలు" అను నా పుస్తకములో, నాలుగవ భాగము, "మానవాళి యొక్క లైంగిక

భావోద్రేకము" అను శీర్షిక గల మొదటి పాఠమును చూడుము. దీనిని నా వెబ్సైట్ నందు కూడ చూడవచ్చును: www.kingdomofchrist.info

ఇప్పుడు మనము "ఇక్కడ ఇప్పుడు" అను మన ధ్యానము కొరకు అలాంటి జీవిత అడ్డంకులను యోచించుదము. ఈ దృశ్యమునందు భార్య మరియు ఆమె క్రైస్తవురాలు అయిన తరువాత ఒక వేళ చేర్చబడి ఉంటుంది. దేవుని వాక్యమునందు విశ్వాసములేని వ్యక్తితో వివాహ నిబంధన నందు ఆమె జతపరచబడినది. పేతురు పత్రికల యొక్క విద్యార్థులముగా, ఈ పరిస్థితులకు లేఖనముల నుండి దేవుని చిత్తమును అన్వయించుట మన పని. ఆమె భర్త వారి కుటుంబమునకు శిరస్సు; కాబట్టి ఆమె అతనికి లోబడియున్నది (1 కొరింథీ. 11:3). ఆమె నిబంధనను చెల్లనిదిగా చేయలేదు, కొట్టివేయలేదు లేక దాని నుండి తొలగిపోలేదు. దేవుడు ఒక పురుషుడు ఒక స్త్రీ జతపరచబడవలెనని నిర్ణయించినాడు (మత్తయి 19:3-6). వివాహము దేవుని చిత్తము; కాబట్టి ఆమె తన భర్తకు మరియు వారి వివాహ నిబంధనకు తన్నుతాను లోబరచుకొన్నది. అపొస్తలుడైన పౌలు, "భార్య భర్తను ఎడబాయకూడదు ఎడబాసిన యెడల పెండ్లి చేసికొనకుండవలెను; లేదా తన భర్తతో సమాధానపడవలెను" 1 కొరింథీ. 7:10-11 అని చెప్పినాడు మరియు అతడు "అయితే అవిశ్వాసియైన వాడు ఎడబాసిన ఎడబాయవచ్చును. అట్టి సందర్భములలో సహోదరునికైనను సహోదరికైనను నిర్భందము లేదు. సమాధానముగా ఉండుటకు దేవుడు మనలను పిలిచియున్నాడు" 1 కొరింథీ. 7:15 అని కొనసాగించివాడు. ఈ క్రైస్తవ స్త్రీ యొక్క భర్త ఆమెను ఎడబాయుటకు నిర్ణయించుకొనినచో, ఆమె అతనిని తన శిరస్సుగా భావించవలసిన బాధ్యత ఎంత మాత్రమును కలిగియుండదు. అయినప్పటికి, అతను మరణించు వరకు లేక వ్యభిచరించువరకు ఆమె మరొకరిని చేసికొనుటకు స్వతంత్రురాలు కాదు (7:39; రోమా 7:1-3; మత్తయి 6:31, 32). వారు సమాధానముగా జీవించలే నప్పుడు ఆమె అతనిని విడచిపెట్టవచ్చును, అయితే ఆమె సమాధానముగా ఉండవలసిన బాధ్యత కలిగియున్నది. అతడు వారి కుటుంబమునకు శిరస్సు కాబట్టి ఆమె అతనికి లోబడి ఉంటుంది. "శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి" రోమా 12:18. ఆమె భర్త ఆమెను అవమానపరచినట్లయితే, ఆమె పగతీర్చుకొనదు, అన్యాయ ప్రవర్తన వలన ఆమె బాధపడినను,ఆమె భయ పెట్టదు. వారు కలిసి సమాధానముగా జీవించు వరకు ఆమె అతనిని విడచి ఉండటమే ఆమెకున్న అవకాశము.

అతను దేవుని వాక్యము వినకపోతే ఆమె ఏమి చేయగలదు? ఈ ప్రశ్నకే ఈ వాక్యభాగములో పేతురు మన కొరకై దైవిక సమాధానమును ఇచ్చియున్నాడు. అతని మొదటి పత్రిక యొక్క విస్తృత సందర్భములో ఈ ప్రశ్నకే అనేక సార్లు సమాధాన మును ఇచ్చియున్నాడు. దేవుని వాక్యమును నమ్మని ప్రజలను మనమెదుర్కొన్నప్పుడు, క్రైస్తవులు ఏమి చేస్తారు? మొదట మనము దేవునికి లోబడియుండాలి ఆ తరువాత ఆయన వాక్యమునందు విశ్వాసులమైయుండుట యొక్క మన జీవిత ఫలితాలను అజ్ఞాన పాలకులకు, కఠినులైన యజమానులకు మరియు అవిశ్వాసులైన జీవిత భాగ స్వాములకు చూపాలి. మనము దేవుని ప్రజలము కాబట్టి, "మీకు మీరే పగ తీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి-పగతీర్చుట నా పని, నేను ప్రతి ఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడు" రోమా 12:19.

ప్రాథమిక సంబంధములో నీవు ఎవరితో కలిసి కాడిమోస్తున్నావో ఆ వ్యక్తిని మార్చుట కొరకు ప్రవర్తనాపరమైన సువార్త, దేవుని జవాబైయున్నది (1 పేతురు 3:1). ప్రవర్తనా పరమైన సువార్త ద్వితీయ సంబంధములో కూడ అవసరమైయున్నది (1 పేతురు 2:12). దేవుని వాక్యమును నిశ్శబ్దముగా బోధించు బోధకుని యొక్క సాధనము ఏమిటి? "సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణమును అక్షయా లంకారముగల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా ఉండవలెను" 1 పేతురు 3:4. మనము ఈ క్రైస్తవ లక్షణములను ఉపయోగిస్తాము. "అంతరంగ" అనేది ప్రజల యొక్క నాశనములేని భాగముగా ఉపయోగించబడినది. అది తిరిగి మంటికి చేరేది కాదు ( మార్కు 9:46-48). అన్ని రకముల సంబంధముల కొరకు క్రైస్తవ జీవిత లక్షణములు సువార్తలో పనిచేస్తాయి; అయినప్పటికి పేతురు క్రైస్తవ స్త్రీ యొక్క ప్రాథమిక సంబంధమును అవిశ్వాసితో వివాహ బంధమునందు బంధించు ఏర్పాటు చేసినాడు.

వివాహబంధము దేవుని ద్వారా తప్ప మానవులెవరి ద్వారా తెంపబడేది కాదు; కాబట్టి, భార్య తన భర్తకు లోబడియుండుట అను మొదటి జీవ నియమమును ఉపయోగిస్తుంది. క్రైస్తవరాలియొక్క వైఖరి "తన్నుతాను" లోబరచుకొనుట. ఆమె ప్రవర్తన విధేయత. ప్రవర్తనకు గ్రీకు మాట anastrophe; అర్థం ప్రవర్తన. విధేయత hupakouo అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. దీని అర్థము, వినుట, శ్రద్ధగా వినుట; తరువాత లక్ష్యముంచు లేక ఆజ్ఞను పాటించు. బైబిలు చరిత్రనందు శారా, అబ్రాహామునకు విధేయత చూపిన ఒక పరిశుద్ధ స్త్రీ.

1 పేతురు 3:2 "వారు భయముతో కూడిన మీ పవిత్ర ప్రవర్తనను చూచి" పవిత్ర అను మాట hagnos అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడినది. దాని అర్థము, అమాయకమైన, శుద్ధమైన. 5.వ. వచనములో ఈ మాట యొక్క మూలము "పరిశుద్ధ" అను మాటలో కూడ కనిపిస్తుంది. పరిశుద్ధ అను మాట hagios నుండి వచ్చినది.

గౌరవము, లేక భయము అనునవి phobos నుండి తర్జుమా చేయబడినవి. ఈ మాట 1 పేతురు 1:17 నందు గౌరవమైన భయము అని తర్జుమా చేయబడినది. 1 పేతురు 3:16లో phobos భయము అని తర్జుమా చేయబడినది.

ఈ సందర్భమునందు phobosను, క్రైస్తవ స్త్రీ మొదట దేవుని యెడల గౌరవ ముతో కూడిన భయము కలిగియున్న భావములో మనము అర్థము చేసికొనవచ్చును. "శ్రేష్టమైన ప్రతి యీవియు, సంపూర్ణమైన ప్రతి వరమును దేవుని యొద్దనుండి వస్తాయి" యాకోబు 1:17 అను విశ్వాసము కలిగియుండుట వలన ఇది జరుగుతుంది. దేవుడు పరిశుద్ధుడు కాబట్టి ఆయన ప్రవర్తన న్యాయమైనదని ఆమె నమ్మినది (1 పేతురు 1:14-16; రోమా 1:17). ఆమె భర్త ఆత్మ దేవుని యొద్దనుండి వచ్చినదని, అది ఆయన స్వరూపములో చేయబడినదని ఆమె నమ్మినది (హెబ్రీ 12:9; యాకోబు 3:9). ఆమె వివాహము దేవుని ద్వారా నిర్వహించబడినది; తత్ఫలితముగా, "జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరు వారికి" 1 పేతురు 3:10 అది మంచిది మరియు సంపూర్ణమైనది. దేవుని పట్ల, ఆయన వాక్యము పట్ల ఆమెకున్న గౌరవము తన భర్తకు భయపడుటకు నడిపిస్తుంది; అనగా, వివాహములో తనకు శిరస్సుగా ఉండుటకు దేవుడు సృజించిన ఒక వ్యక్తిగా అతనిని గౌరవించాలి (1 కొరింథీ 11:3). 1 పేతురు 3:14లో phobos అను అదే మాట వివిధ సందర్భములో వాడబడినది. తర్జుమా దారులు తెలియజేసినట్లుగా, క్రింది సందర్భములో అది "వారి బెదిరింపునకు భయ పడకుడి కలవరపడకుడి."

ఆ విధముగా ఈ క్రైస్తవ స్త్రీ యొక్క పవిత్రత, గౌరవము; ఆమె లోబడిన తీరులో మొదట తెలిపబడినది. అయితే, ఈ లక్షణములు ఆమెలో అభివృద్ధిచెందవలెను; లేనియెడల, వేరు విధమైన ప్రవర్తన అభివృద్ధి చెందుతుంది. ఆమె సరైన విధానములో తన భర్తకు విధేయత చూపక పోవచ్చును. దేవునికి లోబడియుండు వైఖరిని అభివృద్ధి చేసికొనిన వ్యక్తికి తన జీవితభాగస్వామికి లోబడి యుండటం కష్టము కాదు. ఒక పరిస్థితిలో నేర్చుకొనిన వైఖరులు అన్వయింపులో సర్వ సాధారణమైనవి. 7వ. వచనములో "పురుషులారా" అని పేతురు వ్రాసినప్పుడు, "అటువలెనే" అను పదమును వాడటం దయచేసి గమనించండి. ఇతడు దేవుని వాక్యము నందు నమ్మకములేని భర్త కాడు. అతడు క్రైస్తవుడైన భర్త; కాబట్టి, భార్యను గూర్చి పేతురు చెప్పిన దానిలో అధిక భాగము క్రైస్తవుడైన భర్తకు కూడ వర్తిస్తుంది. "మృదువైన, సాధువైన వాడబారని అందమును" 3:4 దేవుడు ప్రేమిస్తాడు. స్త్రీ నందు దానిని ఆయన ప్రేమిస్తాడు మరియు పురుషునియందు ఆయన దానిని ప్రేమిస్తాడు.

భార్య వ్యక్తిత్వమునకు అది అధిక విలువ కలిగినది, అలాగే భర్త యొక్క అంతరంగిక పురుషుని వ్యక్తిత్వమునకు కూడ. సాత్వికము అనుమాట praus అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. W. E. Vine Dictionary of New Testament Words ప్రకారము, "అది ఆత్మ అంతరంగమునందు పనిచేయు కృప; మరియు దాని మొదటి, ముఖ్యమైన అభ్యాసములు దేవుని యెడల ఉంటాయి. కాబట్టి వివాదమైనను ఆటంకమైనను లేకుండ, ఈ ఆత్మయొక్క మృదుత్వము నందు మనతో దేవుని వ్యవహారములు మేలైనవిగా మనము అంగీకరిస్తాము." ఇది తగ్గింపునకు దగ్గర సంబంధము కలిగి ఉన్నది (ఎఫెసీ. 4:1-3; కొలొస్స. 3:12). మృదువైన అనుమాట hesuchios అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడినది. దాని అర్థము, ఇతరు లకు ఆటంకము కలిగించని, లోనుండి లేచునెమ్మది. సాధువైనట్టియు, మృదువై నట్టియు గుణము ఒక వ్యక్తి యొక్క సమాధాన కరమైన సంతోషము గల స్వభావమును తెలుపుతుంది. "సాత్వికులు ధన్యులు; వారు భూలోక మును స్వతంత్రించుకొందురు" మత్తయి 5:5.

**వాక్య భాగము: 1 పేతురు 3:7.** క్రైస్తవ భార్య యొక్క నిశ్శబ్ద ప్రవర్తన సువార్త అను ప్రణాళిక అమోఘమైనదని మనము తలంచుదాము. ఇప్పుడామె చివరకు యేసు క్రీస్తును తన ప్రభువుగా అంగీకరించిన క్రైస్తవ వ్యక్తిని సంతోషముగా వివాహము చేసికొన వచ్చును. యేసు దేవుని తన శిరస్సుగా అంగీకరించినందువలన; ఈ క్రైస్తవకుటుంబము నందు దేవుడు పరిపాలిస్తాడు. దేవుని చిత్తమునకు "తన్నుతాను లోబరచుకొను" ప్రతి వ్యక్తి యొక్క ఫలితమిది. యేసు శ్రమ పొందిన సంగతుల ద్వారా విధేయతను నేర్చుకొనినాడు (హెబ్రీ. 5:8; 1 కొరింథీ. 11:3). భార్య భర్త లిరువురు సంతోషముగా ఉంటారు ఎందుకంటె, వారి ప్రార్థనలను ఏది అడ్డగించదు మరియు "వారు జీవిత కృప యొక్క వారసులు." దేవుని రాజ్యమును, దానిలోని జీవమును స్వతంత్రించు కొనుట వారిద్దరి గురియౌవుతుంది (యాకోబు 1:12; 2:5). గురి కొరకు వారు పోటిపడుట లేదు - వారిద్దరూ వారసులు, sunkleronomos.

వారు వేరు వేరు శరీరముల యందు నివసించుటవలన వేరు వేరు పాత్రలు కలిగి ఉన్నారు. "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూప మందు వాని సృజించెను; స్త్రీని గాను , పురుషునిగాను వారిని సృజించెను" ఆది. 1:27. భర్త పురుష మెదడు కలిగియున్న పురుష శరీరమును కలిగి ఉన్నాడు. భార్య స్త్రీ మెదడు కలిగియున్న స్త్రీ శరీరము కలిగియున్నది. వారిరువురి ఆత్మలు దేవుని యొద్దనుండి వచ్చినవి. వారి ఆత్మలు వాటి పురుష లేక స్త్రీ శరీరములో నివసిస్తాయి.

"దేవుడు మానవ జాతిని ఎందుకు సృజించెను?" అను చర్చనందు లింగబేధ ముండదు (గలతీ. 3:28). దేవుడు మనుష్యులను ఎలా సృజించినాడు అను పఠనమునందు మాత్రమే లింగము ప్రాముఖ్యమైనది. వ్యత్యాసము వారి వారి శరీరములో మరియు శరీరములలో నివసించు మెదడులలో ఉన్నది. "జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి" అని పేతురు చెపినప్పుడు అతని భావమిదియై యుండవచ్చును. భూమి మీద మాత్రమే వారి జీవితములలో పురుష లేక స్త్రీ పాత్రలు నెరవేర్చుటకు దేవుడు వారిని సృష్టించినాడు. పేతురు భార్యను కలిగియుండినందున అనుమానము లేకుండా అనేక ఇతర వ్యత్యాసముల తెలివి కలిగి ఉన్నాడు. దేవుడు అందాల పోటి నిర్వహించు పద్ధతిలో పేతురు భార్య చాలా అందగత్తె అయుండవచ్చును. పేతురు

సంఘములో పెద్దగా యోగ్యత పొందుటకు ఆమె సహాయ పడినందువలన మనమిలా చెప్ప వచ్చును (1 పేతురు 5:1; తీతు. 1:6).

**వాక్యభాగము: 1 పేతురు 3:8-12.** "తుదకు మీరందరు ఏకమనస్కులై యొకరి సుఖ దుఃఖములయందు ఒకరు పాలుపడి, సహోదర ప్రేమ గలవారును, కరుణా చిత్తులును, వినయ మనస్కులునైయుండుడి." క్రీస్తు శరీరముగా పనిచేయు సంఘ కుటుంబము యొక్క ఒక బైబిలు వివరణ ఇది. ఈ లేఖనముపై విస్తృత వ్యాఖ్యానము కొరకు దయచేసి రోమా 12:9-21; 1 కొరింథీ. 12:12-31 చూడండి. "క్రీస్తునందలి" దేవుని సంఘము సంపూర్ణ హక్కులతో దేవుని కుమారులతో నిర్మింపబడినది. కొందరు స్త్రీ శరీరములయందు, కొందరు పురుష శరీరములయందు, యేసుక్రీస్తు ఇప్పుడు అనుభవిస్తున్న శరీరములాంటి శరీరమును ధరించుకొందుమను నిరీక్షణలో మన మిప్పుడు జీవించుచున్నాము (1 యోహాను 3:1-3). ఇంకా ఎక్కువగా మనము దేవుని రాజ్యమును అందలి నిత్యజీవమును స్వతంత్రించుకొను నిరీక్షణ కలిగియున్నాము (మత్తయి 19:28-30; 25:34; 1 పేతురు 1:4).

ఇదీ మన విశ్వాసము. మన విశ్వాసము యొక్క గురి మన ఆత్మల రక్షణ (1 పేతురు 1:4). క్రైస్తవులందరు మన రక్షణ కార్యక్రమములో ఎదుగుక్రమములో ఉన్నారు, "ప్రభువు దయాళు డని మీరిప్పుడు రుచిచూచియున్నారు" 1 పేతురు 2:1-3.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. యేసుక్రీస్తు పరలోకమునకు తిరిగి వెళ్ళకముందు, తరువాత అన్యాయ ప్రవర్తన వలన బాధ పడుటను గూర్చి పేతురు మరియు యోహాను వైఖరులలో వ్యత్యాస మేమి?
2. "దేవుని గూర్చిన వివేకము" కలిగియుండుట క్రైస్తవులు పనిజేయు స్థలమునందు కఠినులైన యజమానులకు లోబడియుండుటకు ఎలా సహకరిస్తుంది? "భక్తి" అనగా నేమి?
3. ఉన్నతమైన వ్యక్తిత్వ నిర్మాణమునకు "ఆయన పగతీర్చుకొనలేదు" అను వాక్యము లోబడుట అను సూత్రమును ఎలా ఎత్తిపడుతుంది? కొన్నిసార్లు సవాలును ఎదుర్కొను వనరులు మన దగ్గర లేనందువలన నిర్ధయగా చూచువారి పట్ల పగతీర్చుకొనవద్దని అనుకొనవచ్చును. పగతీర్చుకొనుటకు యేసు తిరస్కరించుటలోని వ్యత్యాసమేమి? పగతీర్చుకొనవలెనను ద్వంద వైఖరిలో ప్రవేశించుట కంటె, నిర్ధయగా చూచువారిని విధేయతతో అంగీకరించుటకు నిర్ణయించు కొనిన క్రైస్తవుని పట్ల దేవుని ప్రత్యమ్నాయ ప్రణాళికేమి?
4. 1 పేతురు 3:1 మరియు 3:7నందు ఈ వాక్య భాగమునకు ముందు వెనుక చెప్పబడిన దాని సందర్భములో "అటువలెనే లోబడియుండుడి" అను వాక్యము యొక్క సాధ్యమగు అర్థమేమి? 1 పేతురు 2:23లో "ఆయన పగతీర్చుకొనలేదు" అను మాటపై పేతురు దృష్టి పెట్టవలెనను కొనినట్లయితే, క్రైస్తవరాలిని వివాహము చేసికొనిన భర్తను గూర్చి చెప్పుటలో పేతురు భావమేమి? అవిశ్వాసియైన భర్తను కలిగిన స్త్రీకి చెప్పుటలో ఆయన భావమేమి?
5. అవిశ్వాసియైన భర్తను వివాహము చేసికొనిన క్రైస్తవ స్త్రీ, అధిక ప్రసంగము లేకుండ అతనిని గెలుచుటకు ఆజ్ఞాపింపబడినది. ఈ సువార్త ప్రక్రియ కొరకు ఆమెక వసరమైన సాధనము లేమిటి? ఆమె మౌన సువార్త ప్రణాళికనందు విజయం సాధించని సందర్భములో, అపొస్తలుడైన పౌలు అందించిన కొన్ని ప్రత్యమ్నాయము లేమిటి?
6. ఏ విధానములో క్రైస్తవ భర్త తన భార్యను గూర్చి ఆలోచించవలెను? పేతురు ఆజ్ఞలను భర్త అంటిపెట్టుకొని యుండని యెడల అతనిని అడ్డగించునదేది?
7. భార్య, భర్తల కొరకు పేతురు ఇచ్చిన దైవిక ఆజ్ఞతలతో ప్రస్తుత "స్త్రీ సాధికారిత" ఉద్యమము ఎలా కలుస్తుంది?
8. 1 పేతురు 3:8 నందు ఏ గుంపు ప్రజలను గూర్చి పేతురు మాట్లాడుచున్నాడు?